క్లుప్తంగా

కేంద్ర బలగాల కవాతు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక పోలీసులు సోమవారం కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రజినీకర్, ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ చంద్రశేఖర్, కిరణ్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో సోమవారం సీఆర్పీఎఫ్, ఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఆర్ఏఎఫ్ ఏడీ వినోద్ గోపి, పూజారి, రాజు, నరసింహులు, చందు, పాండు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలి

మోటకొండూర్: స్కూల్ దశ నుంచే విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలని ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభా పోటీ పరీక్షల నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్‌రెడ్డి, చక్రవర్తుల శ్రీ నివాసాచార్యులు, శ్రావణ్‌కుమార్, భా గ్యశ్రీ, రాజగోపాల్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

బయో సైన్స్ టాలెంట్ టెస్ట్

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం బయో సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మధు మోహన్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలస్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో గురువారావు, ప్రధానోపాధ్యాయుడు కె.శివకుమార్, బాణాల జయరాజ్, కె.శ్రీనివాస్, విజయ్‌ప్రతాప్, జి.భాస్కర్, నిమ్మల సత్తయ్య, కె.వాణి, వి.అరుణ, వెంకట్, రమేష్, పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ బయోలాజికల్‌ఫోరం ఆధ్వర్యంలో ప దవ తరగతి విద్యార్థులకు బయోసైన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. శ్రీనివాస్‌రెడ్డి, మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు డి.స్వామి, బయాలజీఫోరం అధ్యక్షుడు బాసరాజు యాదగిరి, శేఖర్, మంజుల, జరీనా పాల్గొన్నారు.

చేనేత పద్మ సమైఖ్య జిల్లా అధ్యక్షుడిగా రమేష్

రామన్నపేట : చేనేతపద్మ సమైఖ్య జిల్లా అధ్యక్షుడిగా సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు రమేష్ నియమితులయ్యారు. సోమవారం చేనేతపద్మ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొండ రామ్మోహన్‌నేత, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరందాసు వేణుగోపాల్ నియామక పత్రం అందజేశారు.

మాజీ సర్పంచ్‌లు అరెస్టు

రాజాపేట : పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచ్‌లు తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో మాజీ సర్పంచ్‌లు నాగిర్తి గోపాల్‌రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, చెరుకు విజయ కనకయ్య, జిల్లా ప్రజా ప్రతినిధుల సంఘం అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచ్ లను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు మన్నె పద్మారెడ్డి, యాకరి రేణుక నర్సింగ్‌రావు ఉన్నారు.

అరెస్ట్ చేయడం తగదు

సంస్థాన్ నారాయణపురం: మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం తగదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ అన్నారు. సోమవారం చలో అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్‌లు యాదవరెడ్డి, భిక్షపతి, పాపయ్య, పాండురంగా, చిత్రసేనారెడ్డి, దోనూరి శేఖర్ రెడ్డి, సత్తయ్య తదితరులు ఉన్నారు.

బాల మల్లేష్ మృతి తీరని లోటు

భువనగిరిటౌన్ : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. సోమవారం సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో బాల మల్లేష్ సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, నరసయ్య, ఎండి బాబా,సత్యనారాయణ, సుమన్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క బాలమల్లేష్, పోటు ప్రసాద్‌ల సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కృష్ణ, ముత్యాలు, రాజయ్య, గోరేటి రాములు, మధు, మాణిక్యం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రామన్నపేట : బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ కోటమ్మ భర్త శ్రవన్‌కుమార్ ఇటీవల మృతి చెందాడు. మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్‌ఎస్ మండల, గ్రామ నాయకులు సేకరించిన లక్షా పదివేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయనవెంట మాజీ ఎంపీపీ నీల దయాకర్, మల్లేశం, బొక్క మాధ వరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఇనుప స్తంభాలు

- పాలడుగులో ఇప్పటికీ ఇనుప విద్యుత్ స్తంభాలే దిక్కు
- సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం





పాలడుగులో ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలు

మోత్కూరు : గతంలో విద్యుత్ లైన్ల కోసం గ్రామాల్లో ఇనుప స్తంభాలను ఏర్పాటు చేశారు. వాటితో ప్రమాదాలు పొంచి ఉండడంతో క్రమంగా చాలా గ్రామాల్లో ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. కానీ.. మండలంలోని పాలడుగులో ఎన్నో ఏళ్ల క్రితం నాటిన పాత ఇనుప వి ద్యుత్ స్తంభాలే ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. గ్రామంలో 25 స్తంభాల వరకు ఇనుప స్తభాలే ఉన్నాయి. ఒక్కో స్తంభానికి పదుల సంఖ్యలో వైర్లు ఉండడం ..ఇనుప స్తంభాలు పలుచోట్ల తుప్పుపట్టి వి రి గిపోవడానికి సిద్ధంగా ఉండడంతో ప్రజలు భ యాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్ర మా దం జరుగుతుందోనని జంకుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు ఎన్నోమార్లు మొర పెట్టుకున్నా ప ట్టించుకోవడం లేదని.. ఏదై నా ప్రమాదం జ రిగితేగాని పట్టించుకోరా? అంటూ ప్రజలు వాపోతున్నారు.

తరుచూ ప్రమాదాలు..

పాలడుగు గ్రామంలో ఇనుప విద్యుత్‌స్తంభాల నుంచి ఇళ్లలోకి ఏర్పాటు చేసిన సర్వీస్ వైర్లు తేలి స్తంభానికి తగులుతుండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వానాకాలంలో ఇనుప స్తంభాలకు విద్యుత్ సరఫరా అవుతుండడంతో మూగజీవాలు ప్రమాదాల బారిన పడుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇక వేసవి కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఎర్త్ సక్రమంగా సరఫరా కాక పోవడం..వర్షా కాలంలో ఎర్త్ ఎక్కువగా రావడం వంటి కారణాలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇనుప స్తంభాలను తొలగించాలి



గ్రామంలో ఉన్న విద్యుత్ లైన్ పూర్తిగా కొత్తది వేయాలి. ఇనుప విద్యుత్‌స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. గతంలో సుమారు 25 ఇనుప స్తంభాలను మార్పించి సిమెంటు స్తంభాలను ట్రాన్స్‌కో శాఖ ద్వారా ఏర్పాటు చేయించాను. మిగిలిన ఇనుప స్తంభాలను కూడా తొలగించి సిమెంట్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– మద్రిపల్లి యాదయ్య, మాజీ సర్పంచ్,పాలడుగు

సిమెంట్ స్తంభాలు వేయాలి



గ్రామంలో ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభాలు ఇప్పటికీ ఉన్నాయి. ప్రస్తుతం అవి తుప్పుపట్టిపోయి ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగక ముందే ఇనుప విద్యుత్‌స్తంభాలు తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– గుండు వెంకటనర్సు, సీపీఎం మండల కార్యదర్శి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

పాలడుగు గ్రామంలో ఇనుప విద్యుత్ స్తంభాల లైన్ పరిశీలిస్తాను. సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను. ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాను.

– ప్రభాకర్‌రెడ్డి, ఏఈ, ట్రాన్స్‌కో

గత పదేళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: గత పదేళ్ల పాలనలో ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏడాది కాలంలోనే రూ.350 కోట్లతో ఆలేరును ఏమీ అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని..కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే అబద్ధపు ప్రచారాలతో ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలోనే శామీర్‌పేట, ఆలేరు, బిక్కేరు వాగు, బునాదిగాని కాల్వలపై 43 చెక్‌డ్యామ్‌లను మంజూరీ చేసి నిర్మాణం చేశామన్నారు. గోదావరి జలాలతో ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలను నింపామన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ..బీర్ల ఐలయ్య బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కక్ష్యసాధింపు చర్యలు చేస్తున్నారన్నారు. ప్రొసిడింగ్స్ అంటే ఎమ్మెల్యేకు తెలియదని విమర్శించారు. సాల్వో కంపెనీతో ఎమ్మెల్యే ఐలయ్యకు ఎంత డీలింగ్ కుదిరిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన వచ్చిన సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ అనురాధ, వెంకటేష్, బొట్ల యాదగిరి, ఖలీల్, శ్రీనివాస్, తిరుమలేష్, రవీందర్‌రెడి, వెంకటయ్య, బాలయ్య పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

వలిగొండ : విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని మోత్కూర్ ఎక్సైజ్ ఎస్ఐ క్రాంతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం డైరక్టర్ ప్రవీణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్, ఉపన్యాసకులు వెంకటేశ్వర్లు,శ్రీరాములు, హనీఫ్, మురళి, విజయ్, స్వప్న, సైదా, గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామలను కలిసిన మార్కెట్ చైర్‌పర్సన్

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డిలు సోమవారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోశాలపై దాడిచేసిన వారిని శిక్షించాలి



ధర్నా చేస్తున్న హిందూ సంఘాల నాయకులు

భువనగిరి : ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలోని గోశాలపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద బీజేపీ, బీఆర్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, హిందూవాహిని, భజరంగ్‌దళ్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోశాలన కూల్చివేసిన జేసీబీని సీజ్ చేయాలన్నారు. అనంతరం డీసీపీ రాజేష్ చంద్రకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కందుల శంకర్, కర్రె ప్రవీణ్, తునికి దశరథ, జంపాల దశరథ,గణేష్, శివసాయి, భాస్కర్, ఆనంద్, సంపత్,సందీప్, వెంకటేష్, వీరస్వామి,శివ, బాలనర్సయ్య, మల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

జిల్లా మహా సభలు జయప్రదం చేయాలి



భూదాన్‌పోచంపల్లి : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : చౌటుప్పల్‌లో ఈ నెల 15, 16, 17 తేదీల్లో నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు సోమవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ఎదునూరి మల్లేశం, అశోక్, వనం రాజు, ఎల్లయ్య, అన్నం పట్ల కృష్ణ, నాగమణి, చింతల శివలావుడియా రాజు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : చౌటుప్పల్‌లో ఈ నెల 15,16,17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు సోమవారం పట్టణకేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, పట్టణకార్యదర్శి దుబ్బాక జగన్, కృష్ణారెడ్డి, భిక్షపతి, అశోక్, కోడె బాల్‌నర్సింహ, బుగ్గ లక్ష్మయ్య, వడ్లేపల్లి యాదగిరి, మల్లారెడ్డి, వెంకటేష్, వీరారెడి పాల్గొన్నారు.

రామన్నపేట : చౌటుప్పల్ మండల కేంద్రంలో ఈ నెల 15,16,17 తేదీల్లో నిర్వహించన్ను సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆపార్టీ నాయకులు సోమవారం రామన్నపేటలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, కూరెళ్ల నర్సింహాచారి, మామిడి వెంకట్‌రెడ్డి, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : చౌటుప్పల్ మండల కేంద్రంలో ఈ నెల 15,16,17తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహా సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం స్థానిక సీపీఎం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు, మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం,సాయి, దేశెట్టి సత్యనారాయణ,స్వామి, రమేష్, బాల్ నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని రాగిబావి గ్రామంలో సోమవారం గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగుల్ల రమేష్ అధ్యక్షతన సీపీఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహా సభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, పానుగుల్ల రమేష్, ఎన్నం వెంకట్‌రెడ్డి, కలమ్మ, కొంపెల్లి గంగయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమిషనర్ వెంకటేశ్వరనాయక్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణకేంద్రంలోని 13వ వార్డులో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, శానిటేషన్ ఇనిస్పెక్టర్ ఖయ్యూమ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

భూదాన్‌పోచంపల్లి : చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు సోమవారం యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ ఎం. జంగమ్మ పాల్గొన్నారు.

మంచి నీటి క్యాన్ల పంపిణీ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని జైకేసారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాగు నీటి కోసం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు మంచి నీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్,మండల ఉపాధ్యక్షుడు రుద్రగోని మధు, విజయ్‌కుమార్, రాకేష్, శంకర్, వినయ్, సాయి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

రాజాపేట : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓ నాగవేణికి, ఎంపీఓ కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు జమీల్, గాంధీ, పవన్, లక్ష్మణ్, ఉమేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట విశ్వ బ్రాహ్మణ సంఘం పట్టణ కమిటీ సమావేశాన్ని సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ ఉపేంద్రచారి, రాష్ట్ర నాయకులు వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా కందుకూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా పద్మనాభ శివకుమార్‌చారి, ఉపాధ్యక్షులుగా కోటగిరి విద్యాధర్, కందోజి నరసింహచారి, కోశాధికారిగా జనగాం గోపాల్‌చారి, సహాయ కార్యదర్శిగా వెలిశాల కృష్ణచారిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా శివకోటి వీరస్వామి, చిన్నోజు భగవంతులను నియమించారు.

ప్రమాణ స్వీకారోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డలో రాయల్‌యూత్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యూనస్, ఉపాధ్యక్షులుగా సమీర్, ఇమ్రాన్, కార్యదర్శి ఫర్దీన్, కోశాధికారి అలీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంతో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, అబ్దుల్లా, చోటేభాయ్, హన్నుభాయ్, ఇబ్రహీం, ఎండీ.కరీం, రశీద్ తదితరులు పాల్గొన్నారు.

సామల లక్ష్మమ్మకు నివాళి

భూదాన్‌పోచంపల్లి : మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత తల్లి పోచంపల్లికి చెందిన సామల లక్ష్మమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. లక్ష్మమ్మ మృత దేహాన్ని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ పాక వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పాటి సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



భువనగిరిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆలేరులో..

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరంటీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ వాణి, మాజీ పట్టణ అధ్యక్షులు సోమయ్య, తాహెర్, ఏనుగు ధర్మారెడ్డి, రంగా కష్ణ, సలావుద్దీన్, కొత్త బాల్ రాజ్, గుమ్మడేల్లి రమేష్, హరి యాదవ్, మొహమ్మద్ సలీంపాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్‌చిస్తి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ్రప్రవీణ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల ఉప్పలయ్య, సత్తయ్య, రాసాల కొండల్, ముంతా గణేష్, పిట్టల తిరుమలేష్, సంపంగి అర్జున్, యేషబోయిన శివప్రసాద్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీచౌరస్తాలో సోమవారం పట్టణ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, గ్యార సందీప్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, మోటె రాజు, ఎల్లస్వామి, చేరాల సుధీర్, కుక్క కుమార్, వెంకటేశ్, జయసూర్య, జింక కుమార్, పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మోత్కూరు: మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ , గుండగోని రామచంద్ర,, పైల సోమిరెడ్డి, మల్లు జయశ్రీ,, ప ద్మ, ప్రమీల పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీలో విద్యార్థులకు ప్రభుత్వం ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్, వట్టిపల్లి సిద్ధిరాజు, కూళ్ల నర్సింహులు, కమ్మంపల్లి శ్రీరాములు, ఆంజనేయులు, కూళ్ల సిద్దులు, లక్ష్మన్, శివకుమార్, సిద్ధిమల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్ కేక్ కట్ చేసి ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, పాశం సంజయ్‌బాబు, ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, గుండు మల్లయ్య, మొగుదాల రమేష్, శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, బొబ్బిళ్ల మురళి, మల్లేష్, శేఖర్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పింగళ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, అర్, వెంకటేష్‌గౌడ్, అక్బర్, లక్ష్మయ్య, సత్యనారాయణ, అశోక్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వెల్లంకి గ్రామంలో ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, అయిటిపాముల పెద్దులు మాజీసర్పంచ్ పున్న నారసింహ, తాటిపాముల శేఖర్,వనం చంద్రశేఖర్, మోటె రమేష్, దొమ్మాటి లింగారెడ్డి, పోచబోయిన పరమేష,స్వామి, వెంకట అరవింద్, నిమ్మల మధు, సైదులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, బత్తిని సహదేవ్, పాలకూర్ల వెంకటేశం, బద్దం సంజీవరెడ్డి, గరిసే రవి, సత్తిరెడ్డి, మైసోళ్ల ప్రవీణ్, బత్తిని వరుణ్, ఎండీ సయ్యద్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ .షర్ఫొద్దిన్, ఇమ్మడి దశరథ గుప్తా, అన్నెపర్తి యాదగిరి, వెంకన్న, దార సైదులు, రమేష్, నగేష్, శేఖర్, ప్రశాంత్, అబ్బాస్, శ్రీను పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మ హేందర్ గౌడ్ బాలరాజుగౌడ్, విఠల్ నాయక్, పెంటయ్య గౌడ్, సుధాకర్, రాంజీ నాయక్, సత్యనా రాయణ, రేణుక, సిద్దులు, వెంకటేశం, నవీన్, స్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, హన్మంతు గౌడ్, ఉప్పలయ్య, అయిలయ్య, అనిల్‌కుమార్, యాదగిరి, పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆర్యోగ కేంద్రంలో రోగులకు పండ్లు ,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, రాజేష్, మారిశెట్టి మల్లేష్ , చేడే అంబేద్కర్,నేరటి కుమార్ గూడెపు పాండు. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



రామన్నపేట : వెల్లంకిలో



ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేస్తున్న నాయకులు

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న బీసీ సంఘం నాయకులు

మోత్కూరు : మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. సోమవారం మోత్కూరులో శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, బొడిగె శ్రీనివాస్, కురుమేటి యాదయ్య, శివరాత్రి సత్తయ్య, మర్రి ఆనందం, ఆలకుంట్ల తిరుపతి, కొయ్యలకారి రాజేందర్, శివరాత్రి సాలయ్య, కొయ్యలకారి జహంగీర్, తీగల నర్సింహ్మ, కోమటి లక్ష్మణ్, పత్రెపాటి హన్మంతు, కొంపెల్లి చంద్రమౌళి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలని సీపీఎం నాయకుల ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామం నుంచి లక్ష్మాపురం వరకు బీటీరోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మునిపంపుల నుంచి మండల కేంద్రానికి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేశం, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, జంపాల అండాలు, మేకల క్రిష్ణ, తొల్పునూరి శ్రీనివాస్, నోముల రమేష్, గంటెపాక శివకుమార్, తాళ్లపల్లి జితేందర్, తొల్పునూరి చంద్రశేఖర్, బూడిద భిక్షం, నర్సింహ, జంపాల ఉమాపతి, నాగార్జున, భాషయ్య, స్వామి, శ్రీకృష్ణ, హేమలత, సంధ్య, లక్ష్మి, ధనమ్మ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయాభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన అడ్వకేట్ పిల్లుట్ల జానకి సురేష్ సోమవారం రూ. 2లక్షల విరాళం అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, అర్చకులు లక్ష్మీనర్సింహాచార్యులు, రామచంద్రయ్య గుప్త పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

భువనగిరి : ఎస్‌జీఎఫ్ అండర్–19 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ జట్టుకు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు పల్లే రమేష్‌రెడ్డి,కోచ్ సునిత, ఆకుల పూజ, అధ్యాపకులు పాల్గొన్నారు.